


**శ్రీ జనార్ధనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ (రి)**

ఇ.నెం. 1-6-1/2/6,

చైతన్యపురి, హైదరాబాద్ - 500060.

☎: 040-24036080, **9849011009**

email: sjssstrust@gmail.com

www.sjssstrust.org


**బ్రాహ్మణ వటువులకు సంధ్యావందనాది సత్కర్మానుష్ఠాన శిక్షణకై**

**02-05-2018 నుండి 13-05-2018 వరకు**

# 6 వ వేసవి శిక్షణా శిబిరము

ఆస్తికమహాశయులకు విజ్ఞప్తి

బ్రాహ్మణ బాలురకు సకాలమున ఉపనయనము జరిగి - వారు స్వధర్మానుష్ఠానపరులు అగుట వారికి, వారి కుటుంబములకే కాక లోకమునకు అంతటికినీ శుభకరము. కాలమాన పరిస్థితులలో ఇది చాలా కష్టముగా ఉన్నది. సకాలమున ఉపనయనము అయిన వారికి కూడా సంధ్యావందనాది కనీస ధర్మానుష్ఠానమును గరపుట మనలో చాలా మందికి సాధ్యమగుట లేదు.

**గాయత్రీమాత్రసారోఽపి న చ దుర్బ్రాహ్మణో భవేత్**

బ్రాహ్మణులందరు కనీసము సంధ్యావందనము, గాయత్రీ జపమును మానకుండా చేయుచుండవలెనని మహర్షుల ఉపదేశము. కనుక ఉపనయనము అయిన బ్రాహ్మణ వటువులకు సంధ్యావందనాది సత్కర్మల యందు అవగాహన కల్గించుటకు, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణముగా ఈ సంవత్సరము కూడా వేసవి శిక్షణ శిబిరము ఏర్పాటు చేయవలెనని - భగవత్ప్రేరణతో **శ్రీ జనార్దనాన్ద సరస్వతీ స్వామి సంస్మృతి ట్రస్టు** వారు సంకల్పించినారు. ఈ కార్యక్రమమునకు రాష్ట్రంలోనే ప్రప్రథమ అష్టలక్ష్మీ దేవాలయముగా ప్రసిద్ధిగాంచిన హైదరాబాదులోని వాసవీకాలనీలో జగద్గురువులు, శ్రీ కాంచీ కామకోటి పీఠాధిపతులు, పరమహంస పరివ్రాజకాచార్యవర్యులు **శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారు,** ఉభయ వేదాన్త ప్రవర్తకాచార్య **శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న**

**జీయర్ స్వామి** వారల కరకమలముల ద్వారా ప్రతిష్ఠా మహోత్సవము జరుపబడి అత్యంత వైభవోపేతముగా విరాజిల్లుచున్న పరమ పవిత్రమగు **అష్టలక్ష్మీ దేవాలయము** నందు వేదవేద్యుడగు **అష్టలక్ష్మీ సహిత శ్రీ ఆదినారాయణ స్వామి** దివ్య పాద సన్నిధిలో నిర్వహించుటకొనుటకు **శ్రీ అష్టలక్ష్మీ దేవాలయ కార్యవర్గము** వారు ఈ సంవత్సరము కూడా హృదయ పూర్వకముగ సహకరించుటకు పూనుకొని యున్నారు. వారందరకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఆస్తికులందరు దీనికి సర్వవిధములుగ సహకరించి, ఉపనయనము అయిన మీ చిరంజీవులను ఈ శిక్షణకు పంపి ఈ ప్రయత్నమును జయప్రదము చేయగలరని ప్రార్థన. ఈ శిక్షణ **ఋగ్వేదము మరియు కృష్ణయజుర్వేద శాఖీయులకు** ఏర్పాటు అగుచున్నది. ముమ్ముందు తదితర శాఖలకు కూడ విస్తరించవలెనని ప్రయత్నము.

ప్రస్తుతము ఈ శిబిరమున 100 మందికి తగిన ఏర్పాట్లు ఉన్నవి. కనుక ఆసక్తి గలవారు ముందుగా తమ చిరంజీవుల పేర్లను (16 సంవత్సరములో లోపు వయసు గల వారిని మాత్రమే) నమోదు చేయించుకోగలరు.

వటువులను 01-05-2018 మంగళవారము నాటి సాయంకాలము గం ॥ 05:00 నకే శిబిరమునకు తీసికొనిరాగలరు. శిక్షణ 02-05-2018 బుధవారము ప్రాతఃకాలము నుండి ప్రారంభము అగును.

ఇందుచేరిన వటువులు ఈ 12 రోజులు ఇచటనే ఉండవలెను. **ఉచిత నివాస భోజన సౌకర్యము ఏర్పాటు అయినది.** శిక్షణ వివరములు ప్రక్కపుటలో ఉన్నవి.

**గత సంవత్సరములలో శిక్షణ తీసుకొన్న విద్యార్థులకు ఈ సంవత్సరము వారి స్థాయిని అనుసరించి పై తరగతులలో శిక్షణ ఇవ్వబడును.**

**13-05-2018 ఆదివారము నాడు శిబిరములో పాల్గొనిన విద్యార్థులకు పరీక్షలు, సా 4:00 సమాపనోత్సవ సభ, జయపత్రికల ప్రదాన కార్యక్రమములు ఉండును. ఈ సభకి ఆస్తికమహాశయులందరు విచ్చేసి జయప్రదము చేయ ప్రార్థన.**

## సూచన

**ఆసక్తి గల వారు విద్యార్థుల అభ్యర్థన పత్రములను ఆన్‌లైన్‌లో**

www.sjssstrust.org **అడ్రసునకు 15-04-2018 లోగా పంపగలరు.**

**ఆ తరువాత వచ్చునవి అంగీకరింపబడవు.**

## శిక్షణ తరగతుల దైనందిన కార్యక్రమములు

| | |
|---|---|
| 05:00 నుండి 06:00 | కాలకృత్యములు తీర్చుకొనుట, ప్రాతస్మరణ, స్నానము |
| 06:00 నుండి 07:00 | ప్రాత స్సంధ్యావందనము (అనుష్ఠానం) |
| 07:00 నుండి 08:00 | యోగాసనములు |
| 08:00 నుండి 08:30 | ఉపాహారము |
| 08:30 నుండి 12:00 | సంధ్యావందనము, బోధనాంశములు (పాఠము) |
| 12:00 నుండి 02:00 | మాధ్యాహ్నిక సంధ్యావందనము (అనుష్ఠానం), భోజనము, విరామము |
| 02:00 నుండి 04:00 | సంస్కృత భాషా శిక్షణ మరియు తదితరములు |
| 04:00 నుండి 05:00 | బోధనాంశములు (పాఠము) |
| 05:00 నుండి 06:00 | అల్పాహారము, విరామము |
| 06:00 నుండి 07:00 | సాయం సంధ్యావందనము (అనుష్ఠానం) |
| 07:00 నుండి 08:00 | సద్విషయ ప్రసంగములు |
| 08:00 నుండి 08:15 | ప్రశ్నలు – సమాధానములు |
| 08:15 నుండి 09:30 | భోజనము విశ్రాంతి, పరుండబోవునప్పుడు పఠించవలసిన శ్లోకములు. |

## విద్యార్థులు తెచ్చుకొనవవలసినవి

1. రెండు అంగ వస్త్రములు (తుండ్లు) 2. మూడు తెల్లని లుంగీలు, డ్రాయర్లు
3. రెండు పట్టు పంచలు 4. రెండు దుప్పట్లు
5. పంచపాత్ర, ఉద్ధరిణి, హరివాణము (పళ్ళెము), విభూతి, కుంకుమ

**సెల్ ఫోన్లు తెచ్చుకోకూడదు.**

## గమనిక

ఈ దైనందిన కార్యక్రమములలో పాఠములు జరుగుచున్న సమయములలో ఆసక్తి గల అర్హులగు ఇతరులు కూడా పాల్గొని ఆ పాఠములను అధ్యయనము చేయవచ్చును. అలాగే బోధనాంశములు జరుగు సమయములలో కూడా పాల్గొని శ్రవణం చేయవచ్చును.

## బోధనాంశములు

1) మనుష్యజన్మ యొక్క విశేషము - ప్రయోజనము.
2) ఉపనయనము అంటే ఏమిటి? దాని ప్రయోజనము.
3) ప్రాతఃకాలములో ఆచరించవలసిన విధులు.
4) స్నానము ప్రాముఖ్యత, స్నాన మంత్రములు, సంకల్పము.
5) సంధ్యావందనము ఎందుకు చేయాలి ? ప్రయోజనము ఏమిటి ?
6) సంధ్యావందనములో ముఖ్యమైన విభాగములు వాటి వివరణ.
7) యోగాసనముల ప్రాముఖ్యత, ఆహారనియమములు.
8) ఆహారము తీసుకునేటప్పుడు పఠించవలసిన మంత్రములు, శ్లోకములు.
9) ఆహార విహార నియములు.
10) రామాయణ, మహాభారత కథలు.
11) యజ్ఞోపవీతము ఆవశ్యకత, యజ్ఞోపవీత ధారణవిధి.
12) అగ్నికార్యము, పూజావిధి, స్తోత్రములు.

---

**కార్యక్రమ స్థలము:**

## అష్టలక్ష్మి దేవాలయము

**ప్లాట్ నం. 52-55, వాసవీకాలనీ,**
**దిల్‌సుఖ్‌నగర్ దగ్గర, హైదరాబాద్ - 35.**

---

**మరిన్ని వివరములకు**

## శ్రీ వేద వ్యాస పాఠశాల


బి-22, ఎస్.బి.హెచ్.బ్యాంక్ కాలనీ,
గడ్డి అన్నారం, హైదరాబాద్ - 59.

ఫోన్ : **9849011009, 9440529021, 9849983957**
**9849658030, 9246332784, 9246155398**
**8885055398, 9704706667, 9246332784**

**www.sjssstrust.org, email: jssstrust@gmail.com**